సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: ఎమ్మెల్యే

- గెలుపునకు కృషి చేసిన శ్రేణులకు కృతజ్ఞతలు
- మంత్రి మల్లారెడ్డికి శ్రేణుల ఆత్మీయ సన్మానం

ఎమ్మెల్యే మల్లారెడ్డిని సన్మానించిన మేయర్ బుచ్చిరెడ్డి, పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు సంజీవరెడ్డి,కృష్ణ, స్థానిక నాయకులు

బోడుప్పల్, డిసెంబర్5: అసెంబ్లీ ఎన్నికల్లో మేడ్చల్ ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో విజయం సాధించిన అనంతరం చామకూర మల్లారెడ్డి మంగళవారం తొలిసారి బోడుప్పల్‌లో పర్యటించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మేయర్ సామల బుచ్చిరెడ్డి, పార్టీ అధ్యక్షుడు సంజీవరెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. అనంతరం మల్లారెడ్డి మాట్లాడుతూ...తన విజయానికి అహర్నిశలు కృషి చేసిన పార్టీ నాయులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వం రాకపోయిన అభివృద్ధి మాత్రం ఆగదన్నారు. రాష్ట్రంలో వచ్చిన మిశ్రమ ఫలితాలును హుందాగా స్వీకరించాలని, పార్టీ శ్రేణులకు కేసీఆర్ తనమాటగా చెప్పమన్నారని కార్యకర్తల్లో భరోసా నింపారు. దళితుల పెద్దకంచె ల్యాండ్ పూలింగ్ సమస్య, వక్ఫ్‌బోర్డు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని, ఇచ్చిన మాట ప్రకారం త్వరలోనే వాటికి శాశ్వత పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు. బోడుపల్ పార్టీ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, స్థానిక కార్పొరేటర్లు, 28డివిజన్ల అధ్యక్షులు, కార్యదర్శులు, స్థానిక నాయకులు, ముస్లిం మైనారిటీలు, కార్యకర్తలు ఎమ్మెల్యే మల్లారెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో జడిగ రమేశ్, బందారం నగేశ్, ఏనుగు ప్రతాప్‌రెడ్డి, బొమ్మక్ విశ్వనాథ్, మీసాల యాదగిరి, చక్రపాణిగౌడ్, అలీం, జక్కల రాములు, చిన్నింగల కుమార్, ఉప్పరివిజయ్, శత్రజ్ఞ, పాండు రంగ తదితరులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్: మల్లారెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న ఘట్‌కేసర్ చైర్‌పర్సన్ ముల్లి పావనీ జంగయ్య యాదవ్,కౌన్సిలర్లు,పార్టీ నాయకులు,కార్యకర్తలు

కీసర: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలుపుతున్నబీఆర్ఎస్ నేతలు



శామీర్‌పేట : శామీర్‌పేట మండలం లాల్‌గడీమలక్‌పేట సర్పంచ్ వనజా శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు, నాయకులు చామకూర మల్లారెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు

జవహర్‌నగర్: ఎమ్మెల్యే మల్లారెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న సీనియర్ నాయకులు ప్రసాద్‌గౌడ్, రాహుల్‌కధమ్

మేడ్చల్ కలెక్టరేట్: ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న రాంపల్లి బీఆర్ఎస్ సీనియర్ నేత అంజయ్యగౌడ్, నాయకులు, కార్యకర్తలు

మేడ్చల్ రూరల్ : ఎమ్మెల్యే మల్లారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన గుండ్లపోచంపల్లి మున్సిపల్ కౌన్సిలర్ మల్లికార్జున్ ముదిరాజ్, బీఆర్ఎస్ నేతలు

ఘట్‌కేసర్ రూరల్ : మంత్రి మల్లారెడ్డిని సన్మానించి శుభాకాంక్షలు తెలుపుతున్న మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి కొండల్ రెడ్డి, భక్షపతి గౌడ్ తదితరులు

మేడ్చల్ : ఎమ్మెల్యే మల్లారెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్ రాజు

9న కార్తిక సమారాధన వనభోజనాలు

పీర్జాదిగూడ, డిసెంబర్5: పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోని శ్రీ అభయాంజనేయ బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో ఈనెల 9న ఉప్పల్ నల్ల చెరువు సమీపంలో ఉన్న సాయిబాబా ఆలయంలో కార్తిక సమారాధన వనభోజనాలు నిర్వహిస్తున్నట్లు బ్రాహ్మణ సేవా సమితి అధ్యక్షుడు పాలకుర్తి శేషగిరిరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9నుంచి సాయంత్రం 4గంటల వరకు నిర్వహించే ఈ కార్తిక సమారాధన వన భోజనాలకు బ్రాహ్మణ బంధువులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

ఘనంగా పీర్జాగూడ మేయర్ జన్మదిన వేడుకలు

మేయర్ జక్క వెంకట్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్లు హరిశంకర్‌రెడ్డి

మేయర్ జక్క వెంకట్‌రెడ్డికి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్ ఎంపల్ల అనంతరెడ్డి,నాయకులు

పీర్జాదిగూడ, డిసెంబర్ 5: పీర్జాదిగూడ నగరపాలక సంస్థ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం మేడిపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ పెసిడెంట్, ఎమ్మెల్యే కేటీ రామారవు, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, డిప్యూటి మేయర్ కుర్ర శివకుమార్‌గౌడ్, కార్పొరేటర్లు, హరిశంకర్‌రెడ్డి, అనంతరెడ్డి, హాజరై ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పీర్జాదిగూడ, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ల పరిధి ప్రాంతాల్లోని కా ర్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు, కాలనీ సంక్షేమసంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున్న హాజరై ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బీఆర్ఎస్ యూత్ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పలువురు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్‌రెడ్డి, అనంతరెడ్డి, భీంరెడ్డి నవీన్‌రెడ్డి, సుభాశ్‌నాయక్, యుగేంధర్‌రెడ్డి, బచ్చరాజు, నాయకులు శ్రీధర్‌రెడ్డి, పప్పుల అంజిరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, బండారి రవీందర్, కృష్ణగౌడ్, పరిసర ప్రాంతాల నాయకులు పాల్గొన్నారు.

మేడ్చల్ కలెక్టరేట్ : ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని నాగారం మున్సిపాలిటీ చైర్మన్ చంద్రారెడ్డి కలిసి, శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు వైస్ చైర్మన్ మల్లేశ్ యాదవ్, కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, నాయకులు ఆంజనేయులు గౌడ్, శ్రీనివాస్ గౌడ్ ఉన్నారు.

ముసురే..ముసురు

మేడ్చల్, డిసెంబరు 5:మిగ్‌జాం తుపాన్ ప్రభావంతో నియోజకవర్గ వ్యాప్తంగా ఆకాశం మేఘావృతమైంది. సోమవారం రాత్రి నుంచే ముసురు ప్రారంభమైంది. నియోజకవర్గంలోని మేడ్చల్, శామీర్‌పేట, ఘట్‌కేసర్, కీసర తదితర ప్రాంతాల్లో మంగళవారం ఉదయం నుంచి రాత్రి వరకు ముసురు కురుస్తూనే ఉంది. అసలే చలికాలం, ఆపై ముసురు కురవడంతో చలితో జనం వనుకుతున్నారు. దీంతో విధులకు వెళ్లే ఉద్యోగులు,పాఠశాలలకువిద్యార్థులు ఇబ్బంది పడ్డారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

కీసర, డిసెంబర్ 5: కీసరలో అన్నరాసి మంగళవారం ఎల్లయ్య మృతి చెందారు. ఆయన మృతి విషయం తెలుసుకున్న కీసర బీఆర్ఎస్ సీనియర్ నేత నాయకపు వెంకటేశ్ ముదిరాజ్, కీసర మాజీ ఎంపీటీసీ బెలిదే రమేశ్‌గుప్త వారి కుటుంబాన్ని కలిసి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అత్యక్రియల కోసం నాయకపు వెంకటేశ్ ముదిరాజ్ రూ.10 వేలు, బెలిదే రమేశ్ గుప్త రూ.5వేల ఆర్థిక సాయం చేశారు.

విద్యార్థి దశలోనే.. నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

మేడ్చల్, డిసెంబరు 5: విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ జక్కుల నర్సింహారెడ్డి సూచించారు. కళాశాలలో మంగళవారం స్టూడెంట్ యాక్షన్ కమిటీ(సాక్)ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి సంఘాల ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న నాయకత్వ లక్షణాలు వెలుగు చూస్తాయన్నారు.కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి త్రిశూల్ రెడ్డి, కోశాధికారి త్రిలోక్ రెడ్డి, కరస్పాండెంట్ సంగీతారెడ్డి, కళాశాల డైరెక్టర్ మోహన్‌బాబు, ప్రిన్సిపాల్ లోకనాథం, సాక్ డీన్ రామదాసు తదితరులు పాల్గొన్నారు. సాక్‌అధ్యక్షుడిగా షైక్ జకీర్, ఉపాధ్యక్షుడిగా హెహనాజ్ హుస్సేన్,కార్యదర్శి నవీన్‌కుమార్, కోశాధికారిగాదివ్యశ్రీ ఎన్నికయ్యారు.



కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, అధ్యాపకులు